క్లుప్తంగా

వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేకాలంకరణలో స్వామి

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్‌లో ఉన్న శ్రీలక్ష్మీగోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు పల్లకిసేవ శనివారం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకాలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

4,232 మద్యం బాటిళ్ల స్వాధీనం

ఇందుకూరుపేట/ ముత్తుకూరు : ముత్తుకూరు మండలం పంటపాళెంలో 4,232 మద్యం బాటిళ్లను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, ఇందుకూరుపేట సెబ్ అధికారులు శనివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు మూడు కార్లు, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఇందుకూరుపేట సెబ్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ దాడుల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు రమణయ్య, వాసుదేవన్, ఇందుకూరుపేట సెబ్ సీఐ ఎస్.శ్రీనివాసులు, ఎస్సై వై.శ్రీనివాసులు పాల్గొన్నారు. పూర్తి వివరాలు తెలియజేయాల్సి ఉంది.

నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు



రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న ఆరిఫ్ హాఫీజ్

నెల్లూరు(క్రైమ్): నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ ఆదేశించారు. చిన్నబజార్, నవాబుపేట, బాలాజీనగర్, నెల్లూరు రైల్వే పోలీస్‌స్టేషన్లతో పాటు ఆరెస్సార్ స్కూల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గస్తీని ముమ్మరం చేసి నేరాలను కట్టడి చేయాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. రైళ్లల్లో నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా తనిఖీలను ముమ్మరం చేయాలని సూచించారు. ఎస్పీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఇన్‌స్పెక్టర్లు అశోక్‌కుమార్, బాబీ, వీరానాయక్, రైల్వే ఎస్సై హరిచందన తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఏ ట్రస్ట్ ఫర్ ఆల్ సంస్థ అధ్యక్షుడు అశోహరి వెంకటేష్ కోరారు. ఈ మేరకు గాంధీబొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్కులో కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్, రమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వేడుకగా బ్రహ్మోత్సవాలు

నెల్లూరు(బృందావనం): చైత్రమాసాన్ని పురస్కరించుకొని నగరంలోని వివిధ ప్రధాన ఆలయాల్లో వార్షిక బ్రహ్మోత్సవాలను నయనానందకరంగా నిర్వహిస్తున్నారు.

- సంతపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారు జింకవాహనంపై దర్శనమిచ్చారు. ఈఓ దర్గయ్య పాల్గొన్నారు.
- ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని కోదండరామస్వామి దేవస్థానంలో స్వామివారు సూర్యప్రభ, హంసవాహనాలపై విహరించారు. ఉభయకర్తలుగా పెనుబాక గంగాధర్‌రెడ్డి, శోభారాణి దంపతులు వ్యవహరించారు.
- బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో కొలువైన సీతారామ, లక్ష్మణ, హనుమత్ సమేత అనంత కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి హనుమంతసేవను నిర్వహించారు. ఉభయకర్తలుగా భాస్కర్, అమృతవల్లి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన పాలకమండలి అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లుగుప్తా, రత్నం, కోశాధికారి మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.
- మూలాపేటలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో సూర్యప్రభ, హంసవాహనంపై స్వామివారు విహరించారు. ఉభయకర్తలుగా బాలాజీ రవీంద్రనాథ్‌సింగ్, సత్యవతిబాయి దంపతులు, గండవరపు నిరంజన్‌రెడ్డి వ్యవహరించారు.

చరిత్రలో నిలిచిపోయేలా పాలన



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి కాకాణి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం : దేశ చరిత్రలో ఎవరికీ సాధ్యంకాని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందించారని, ప్రజలు ఓట్లు వేసి పట్టం కట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రామదాసుకండ్రిగ, నాయుడుపాళెం, ఇడిమేపల్లి గ్రామాల్లో శనివారం సాయంత్రం మంత్రి కాకాణి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మంత్రి కాకాణికి అడుగడుగునా బ్రహ్మరథం పలికారు. ప్రచారంలో భాగంగా ప్రతి కాలనీలో మహిళలను, వృద్ధులను మంత్రి ఆప్యాయంగా పలకరించి, జగనన్న పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలతో మా కుటుంబాలు చాలా సంతోషంగా ఉన్నాయని ఈ సందర్భంగా పలువురు మహిళలు చెప్పారు. అనంతరం కాకాణి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ఊసే లేకుండా ప్రజలను అన్ని విధాలా మోసం చేశారని తెలియజేశారు. జగనన్న పాలనలో ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయడంతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. గత టీడీపీ పాలనలో సోమిరెడ్డి అధికారాన్ని అడ్డంపెట్టుకుని అడ్డగోలుగా దోచుకున్నాడే తప్ప, ప్రజల సమస్యలను పరిష్కరించిన దాఖలాల్లేవన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో రామదాసుకండ్రిగ, ఇడిమేపల్లి గ్రామాలకు ఏళ్ల తరబడి ఉన్న సాగునీటి సమస్యకు సొంత నిధులు వెచ్చించి సాగు నీటికాలువ తవ్వించినట్లు వివరించారు. దీని వల్ల రైతులు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పంటలు పండించుకుంటున్నట్లు చెప్పారు. టీడీపీ పాలనలో సోమిరెడ్డి రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించకుండా, మిల్లర్ల వద్ద ముడుపులు తీసుకుని జేబులు నింపుకున్నాడని విమర్శించారు. తమ పాలనలో మద్దతు ధర కంటే అదనంగా పండించిన ధాన్యాన్ని అమ్ముకునేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ప్రజలు ఆలోచన చేసి జరగబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో 15 కుటుంబాల చేరిక

రామదాసుకండ్రిగ గ్రామంలో 15 కుటుంబాలు టీడీపీకి గుడ్‌బై చెప్పి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి మంత్రి కాకాణి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు షాజహాన్, ఉప్పు భూపయ్య, చల్లా చెంచయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

‘ఏపీ హంస’ బుచ్చి కార్యవర్గం ఎన్నిక



సన్మానం అందుకున్న నూతన కార్యవర్గ సభ్యులు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీ హంస) బుచ్చిరెడ్డిపాళెం మండల నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక సీహెచ్‌సీలో శనివారం జరిగింది. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సుధాకర్‌రావు పాల్గొని, మాట్లాడారు. బుచ్చి మండల ప్రెసిడెంట్‌గా వి.సరస్వతి, జనరల్ సెక్రటరీగా మాధవరావు, ట్రెజరర్‌గా బి.వెంకటసుబ్బయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రవిచంద్రను ఎన్నుకున్నట్లు చెప్పారు. వీరితో పాటు 20 మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ డాక్టర్ పద్మజ, కమల్ కిరణ్, ఆర్, ఇందిర, పరిమళ, ఎస్‌కే జలీల్, కప్పా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు వరిగొండలో మంత్రి ఎన్నికల ప్రచారం

తోటపల్లిగూడూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం మండలంలో ఎన్నికల ప్రచారం చేస్తారని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ శనివారం తెలిపారు. ఉదయం 9 గంటలకు వరిగొండ పంచాయతీలో మంత్రి తన ఎన్నికల ప్రచారం సాగిస్తారన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ఎమ్మెల్యే ప్రసన్న ఎన్నికల ప్రచారం నేడు

కోవూరు : మండలంలోని గంగవరం, ఇనమడుగు గ్రామాల్లో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఉదయం 7 గంటలకు గంగవరంలో, మధ్యాహ్నం 3 గంటలకు ఇనమడుగు గ్రామంలో రోడ్ షో చేపడుతారు.

గజ వాహనం బహూకరణ



ఇందుకూరుపేట : మండలంలోని జగదేవిపేట దళితవాడలో కొలువైన శ్రీరామాలయంలో స్వామివారి గ్రామోత్సవానికి అదే గ్రామానికి చెందిన మన్నెంగి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం కుమారులు మన్నెంగి వరప్రసాద్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, కుమార్‌రెడ్డి శనివారం గజ వాహనాన్ని బహూకరించారు. సుమారు రూ.50 వేలు విలువ చేసే గజ వాహనాన్ని వైఎస్సార్‌సీపీ నేత బట్టేపాటి నరేంద్రరెడ్డి చేతుల మీదుగా గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో రవిచంద్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకయ్య, పెంచలయ్య, భాను, గోపీ, జయ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

150 మద్యం బాటిళ్ల పట్టివేత



మద్యం బాటిళ్లతో పాటు, నిందితుడితో పోలీసులు

వెంకటాచలం : మండలంలోని పూడిపర్తి గ్రామానికి చెందిన బట్టేపాటి గురుప్రసాద్ వద్ద 150 మద్యం బాటిళ్లను సెబ్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. గురుప్రసాద్‌కు చెందిన టైలర్ షాపులో మద్యం బాటిళ్లు ఉన్నాయనే సమాచారంతో సెబ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో 150 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, గురుప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ మద్యం బాటిళ్ల విలువ రూ.22,950 ఉంటుందని సెబ్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై మల్లికార్జునరావు, సిబ్బంది వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సుబ్బయ్య, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

314 మద్యం బాటిళ్ల సీజ్

నెల్లూరు(క్రైమ్): ఎన్నికల తరుణంలో మద్యం అక్రమ రవాణా, అనధికార విక్రయాలపై పోలీస్, ఎస్‌ఈబీ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా సైదాపురంలో 20, కృష్ణపట్నంలో తొమ్మిది, కొండాపురంలో 15, సంగంలో 11, దుత్తలూరులో ఏడు, జలదంకిలో 25, చేజర్లలో పదింటిని పోలీసులు.. 217 బాటిళ్లను ఎస్‌ఈబీ అధికారులు శుక్ర, శనివారాల్లో సీజ్ చేశారు.

చంద్రబాబుపై ప్రజలకు నమ్మకం లేదు

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం : చంద్రబాబుపై రాష్ట్ర ప్రజలకు నమ్మకం లేదని, అందువల్లే ఆయన సభలకు జనం కరువయ్యారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామదాసుకండ్రిగ, ఇడిమేపల్లి పంచాయతీలో శనివారం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో గెలిచిన తరువాత చంద్రబాబు చేసిన మోసాలకు ఇప్పటికీ ప్రజల్లో ఆగ్రహం తగ్గలేదన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ఎక్కడ సభ పెట్టినా ప్రజలు ఛీకొడుతూ, సభల వైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. పొదలకూరులో చంద్రబాబు నిర్వహించిన సభకు కనీసం వెయ్యి మంది కూడా హాజరు కాకపోవడం అతని దీన పరిస్థితికి అద్దం పడుతోందని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడ సభ నిర్వహించినా ప్రజా స్పందన విశేషంగా కనిపిస్తోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చెప్పిన దానికంటే మిన్నగా పరిపాలన చేయడంతో ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించిన ప్రజల రుణం తీర్చుకునేలా కృషి చేస్తానన్నారు. ఇడిమేపల్లి, రామదాసుకండ్రిగ గ్రామాల రైతుల ఏళ్లనాటి సాగునీటి సమస్యకు పరిష్కారం చూపడంతో వారు జీవితాంతం గుర్తు పెట్టుకుంటారనే నమ్మకం ఉందన్నారు. ఎన్నికల్లో ఓటమి చెందినా మంత్రి పదవి పొందిన సోమిరెడ్డి సర్వేపల్లికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలోనూ తాను ప్రజలకు అండగా నిలిస్తే, సోమిరెడ్డి కరోనాకు భయపడి హైదరాబాద్‌లో దాక్కున్నట్లు చెప్పారు. నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించే వారికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ వేమారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకటశేషయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు, ఎంపీటీసీలు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, రాపూరు అంకయ్య, సర్పంచ్ ఉప్పు యశస్విని, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి, కొణిదెన విజయభాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను విక్రయిస్తే చర్యలు



పూడికతీత పనులను పరిశీలిస్తున్న వెంకటరమణ

నెల్లూరు(బారకాసు): పర్యావరణ పరిరక్షణకు గానూ నిర్దేశించిన మోతాదులో ఉన్న ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తులనే వినియోగించాలని, నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంహెచ్‌ఓ వెంకటరమణ పేర్కొన్నారు. వనంతోపు కూడలిలో వాటర్ ప్యాకెట్లను విక్రయిస్తున్న దుకాణంపై దాడులను ఆయన ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగ సిబ్బంది శనివారం నిర్వహించారు. సింగిల్ యూజ్ గ్లాసులు, కవర్లు, వాటర్ ప్యాకెట్లను చేసుకున్నారు. దుకాణ యజమానికి నోటీస్‌ను జారీ చేసి భారీగా జరిమానాను విధించారు. ప్రజలు సైతం బాధ్యతగా వస్త్ర సంచులనే వినియోగించాలని కోరారు.

ప్రత్యేక బృందాలతో రోజూ స్పెషల్ డ్రైవ్

నగరంలోని వాణిజ్య ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు నగరపాలక సంస్థ నిర్దేశించిన ప్రమాణాల అమలును పరిశీలించేందుకు గానూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని ఎంహెచ్‌ఓ వెంకటరమణ పేర్కొన్నారు. భగత్‌సింగ్ కాలనీ, అలీనగర్, హరనాథపురం, ట్రంక్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో కాలువల పూడికతీత పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. స్పెషల్ డ్రైవ్‌ను ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో రోజూ నిర్వహించనున్నామని వెల్లడించారు. దుకాణాల వద్ద డస్ట్‌బిన్లను విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానాలను విధిస్తామని స్పష్టం చేశారు. స్వచ్ఛ నెల్లూరు సాకారానికి సహకరించాలని.. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయొద్దని కోరారు.

కోవూరు ఓటర్లు చైతన్యవంతులు



ప్రజలకు నమస్కారం చేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- ధనవంతులను తరిమికొట్టిన చరిత్ర కోవూరు నియోజకవర్గానిదే
- ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కొడవలూరు : కోవూరు నియోజకవర్గ ఓటర్లు ఎంతో చైతన్యవంతులని, హుందాగా వ్యవహరిస్తారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ అన్నారు. మండలంలోని చింతచెలిక, తాటాకుల దిన్నె, పెమ్మారెడ్డిపాళెం, బొంతలపాళెం, పాతవంగల్లులో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మారెడ్డిపాళెంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కోవూరు ఓటర్లను డబ్బుతో కొనలేరన్నారు. గతంలో ధనవంతులు పోటీ పడితే తరిమికొట్టిన చరిత్ర కోవూరు ఓటర్లకు ఉందన్నారు. ఇప్పుడు కొత్తగా ఓ ధనవంతురాలిని టీడీపీ పోటీలో దించిందని, గతంలోని ధనవంతులకు ఎదురైన చేదు అనుభవమే ఆమెకు ఎదురు కాబోతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెమ్మారెడ్డిపాళెన్ని ప్రత్యేక పంచాయతీగా మార్చినట్లు తెలిపారు. గ్రామ వాసుల కోరికను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో తాను చేశానన్నారు. అయినప్పటికీ ఇక్కడి నాయకుడొకరు డబ్బు తీసుకుని పార్టీ మారినట్లు తెలిపారు. అలాంటి వారి వల్ల వైఎస్సార్‌సీపీకి ఎలాంటి నష్టం లేదన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారే పార్టీ మారుతున్నారు తప్ప తనపై, జగనన్నపై నమ్మకం ఉన్న వారు పార్టీ మారడం లేదన్నారు. మీ కుటుంబంలో మేలు జరిగి ఉంటేనే తనకు ఓటు వేయాలని జగన్‌మోహన్‌రెడ్డి బాహాటంగానే చెప్పారని, ఇలా చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు లేరన్నారు. కరోనా గడ్డుకాలంలో సైతం ప్రజలకు అండగా నిలిచిన తనను, జిల్లా రూపురేఖలు మార్చగల విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ ఓటుకు రూ.5 వేలు ఇచ్చి ప్రలోభ పెట్టాలని టీడీపీ చూస్తోందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. డబ్బుతో సంక్షేమ ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని, ఇదే జరిగితే పేదలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుని సంక్షేమ ప్రభుత్వాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, వైఎస్సార్‌సీపీ, సచివాలయాల మండల కన్వీనర్‌లు గంధం వెంకటశేషయ్య, కొండా శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ జి.జ్యోతి, సర్పంచ్‌లు మారంరెడ్డి రంగారెడ్డి, వల్లావురం నవీన్, బెజవాడ లక్ష్మీబాయి, నాయకులు బెజవాడ యుగంధర్ సింగ్, చెన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

సిబ్బంది సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న సీఐ రాంబాబు

పొదలకూరు : విధి నిర్వహణలో అగ్నిమాపక సిబ్బంది సేవలు మరువలేనివని పొదలకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రాంబాబు పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సమావేశంలో శనివారం సీఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారులు అగ్నిమాపక చట్టాలను తెలుసుకుని నిబంధనల మేరకు వ్యాపారాలు చేయాల్సిందిగా సూచించారు. ఎవరో చేసే తప్పుకు ఇతరులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. అగ్నిప్రమాదాలపై ప్రాథమికంగా కొంత వరకు అవగాహన ఉంటే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ టి.విజయవరకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి కాకాణి

పొదలకూరు : పొదలకూరు పంచాయతీ వెంకటేశ్వరనగర్(తోకంచి) నుంచి సోమిరెడ్డి సమక్షంలో చేరిన వారితో పాటు పలువురు నేతలు టీడీపీని వీడి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మొత్తం 30 కుటుంబాలకు చెందిన వారు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ సోమిరెడ్డి వేసిన కండువాలను 24 గంటలు తిరక్క ముందే చంద్రబాబు పొదలకూరు వచ్చిన సమయంలో పక్కన పారేసిన కార్యకర్తలు తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. సోమిరెడ్డి శిబిరంలో ఉంటే మూడో పర్యాయం ఓటమి తప్పదని బెంబేలెత్తి తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు విమర్శించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గుంటి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు(వెంకీ), వాకాటి శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: ఎన్నికల ప్రచారంలో రజత్‌కుమార్‌రెడ్డి



మనుబోలు : పూజితకు గజమాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

మనుబోలు : అభివృద్ధి, సంక్షేమం ఇప్పటి లానే కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత కోరారు. మనుబోలు కోదండరామపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి మహిళలను పలకరిస్తూ వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్లుగా కాకాణి చేసిన సేవలను వారికి వివరించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. కాకాణి ఒక ఎమ్మెల్యేగా, మంత్రిగా కాకుండా ఇంటి బిడ్డలా సేవలందించాడని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను నాన్న పరిష్కరించారని తెలిపారు. ఇప్పుడు ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను కూడా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత పరిష్కరిస్తారని తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా జగనన్న ప్రభుత్వం సమాజంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి చూపించారన్నారు. తొలుత పూజిత ప్రచారానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఆమె వెంట ఎంపీపీ గుండాల వజ్రమ్మ, ఉప సర్పంచ్ కడవేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సాయిమోహన్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవీంధర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, రమేష్, రఫీ, మహేంద్రవర్మ, కేవీఆర్‌గౌడ్, కోటేశ్వరగౌడ్, సుధాకర్‌రెడ్డి, వేణయ్య, మణి, దయాకర్, కిశోర్‌నాయుడు, గిరి తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ పరిధిలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: బుచ్చి నగర పంచాయతీ పరిధిలోని 5, 8, 9 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రసన్న సతీమణి గీతారెడ్డి, కోడలు పూజారెడ్డి, నల్లపరెడ్డి రాహిన్ కుమార్‌రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరోసారి వైఎస్సార్‌సీపీకి అవకాశం ఇస్తే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు జరిగేందుకు అవకాశం ఉంటుందని ఓటర్లకు తెలియజేశారు. కోవూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

పొదలకూరు : పట్టణ పరిధిలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి కోరారు. పట్టణంలోని బాలాజీనగర్, శ్రీనివాసపురం, కాకాణి రమణారెడ్డి నగర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. త్వరలో పట్టణ వాసులు ప్రతినిత్యం కండలేరు జలాలు సేవించేందుకు పనులు పూర్తవుతున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, మూలి సతీష్‌కుమార్‌రెడ్డి, ఎం.శేఖర్‌బాబు, మద్దిరెడ్డి రమణారెడ్డి, ఎం.శివశంకర్, ఎస్‌కే అంజాద్, హేమంత్, మూర్తి, శంకర్, రవికుమార్, ఆనంద్‌రావు, చొప్పా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరు : కాకాణి నగర్‌లో..



పొదలకూరు : బాలాజీనగర్‌లో..